ChimataMusic.com

# ఆకాశం ఎందుకో పచ్చబడ్డదీ..

**చిత్రం: స్వయంవరం (1982)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: రాజశ్రీ**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

ఆకాశం ఎందుకో పచ్చబడ్డదీ.. ఆ నడుము బొట్టేమో ఎర్రబడ్డది

ఆకాశం ఎందుకో పచ్చబడ్డదీ.. ఆ నడుము బొట్టేమో ఎర్రబడ్డది!!

వీచే గాలుల తాకిడి.. సాగే గువ్వల అలజడి..

రా రమ్మని పిలిచే పైటడీ.. ఈ ఈ ఈ!!

ఆకాశం ఎందుకో పచ్చబడ్డదీ.. ఆ నడుము బొట్టేమో ఎర్రబడ్డది

వీచే గాలుల తాకిడి.. సాగే గువ్వల అలజడి..

రా రమ్మని పిలిచే పైటడీ.. ఈ ఈ ఈ!!

ఆకాశం ఎందుకో పచ్చబడ్డదీ.. ఆ నడుము బొట్టేమో ఎర్రబడ్డది!!

**చరణం 1:**

పసుపు పచ్చ లోగిలిలో.. పసుపుకొమ్ము కొట్టినట్టు..

నీలి రంగు వాకిలిలో పసుపారబోసినట్టు..

పాదాల పారాణి అద్దినట్టూ..

పాదాల పారాణి అద్దినట్టూ

నుదుటిపై కుంకుమ దిద్దినట్టూ!!

ఆకాశం ఎందుకో పచ్చబడ్డదీ.. ఆ నడుమ బొట్టేమో ఎర్రబడ్డది!!

**చరణం 2:**

పచ్చపచ్చని పందిరంతా తాంబూలం వేసినట్టు..

విరబోసిన తలనిండా కనకాంబరమెట్టినట్టు..

ఎర్రనీళ్ళు దిష్టి తీసి పోసినట్టు..

ఎర్రనీళ్ళు దిష్టి తీసి పోసినట్టు

కర్పూరం హారతీ ఇచ్చినట్టూ!!

ఆకాశం ఎందుకో పచ్చబడ్డదీ.. ఆ నడుమ బొట్టేమో ఎర్రబడ్డది

వీచే గాలుల తాకిడి.. సాగే గువ్వల అలజడి..

రా రమ్మని పిలిచే పైబడీ.. ఈ ఈ ఈ!!

ఆకాశం ఎందుకో పచ్చబడ్డదీ.. ఆ నడుమ బొట్టేమో ఎర్రబడ్డది..ఈ ఈ ఈ!!